# విద్యా, వినోదదాయకంగా ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

విద్యా, వినోదదాయకంగా ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన 19-11-2024 స్థానిక ఆర్ట్స్ కళాశాల సామాజిక శాస్త్రాలు చేసిన అమరావతి క్షేత్ర పర్యాటన విద్యార్థులకు ఎంతో తృప్తిని ఇచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ విధానసభ వారి రాష్ట్ర ఉన్నత కమీషనర్ వారి ఆధ్వర్యంలో రాజముండ్రి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కలిగింది. రాజనీతి శాస్త్రం, జర్నలిజం ,సోషల్ వర్క్ , తత్వ శాస్త్ర విద్యార్థులు, ఆయా విభాగాల అధ్యాపకులు కలిసి మొత్తం 100 మంది ఈ పర్యాటనలో ఉదయం 11. గంటల సమావేశంలో సుమారు గంట సేపు కళాశాల అధ్యాపకులు, విద్యార్థి విద్యార్థునులు సమావేశాలను వీక్షించారు . తరువాత సచివాలయ భవన సముదాయాన్ని సందర్శించారు. అక్కడే ఉన్న "అన్న కేంటీన్ " లో భోజనం చేసి ఉండవల్లి గుహలను దర్శించారు . చివరగా "Dr. బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం" ప్రాంగణాన్ని కూడా సందర్శించారు.

అసెంబ్లీ సమావేశాల్లో జరిగే శాసన రూపకల్పన ప్రక్రియని చర్చలను ప్రత్యక్షంగా విద్యార్థులు అవగాహన చేసుకున్నారు . అదేవిధంగా "ఉండవల్లి చారిత్రిక " కట్టడాలను శిల్పకళా వైభవాన్ని ప్రత్యక్షంగా సందర్శించి అర్థం చేసుకున్నారు. విజయవాడ నగరంలో నిర్మించబడిన అంబేద్కర్ భారీ శిలా విగ్రహాన్ని, దాని ప్రాధాన్యతను కూడా తెలుసుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ

కళాశాల నిర్వాహణలో రాష్ట్ర ఉన్నత విద్య కమీషనర్ వారి పాత్రను అధ్యాపకులు, విద్యార్థులు, తెలుసుకున్నారు. ఈ క్షేత్రపర్యాటనకు వనరులను సహకరించి పూర్తిగా అందించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ Dr.రామచంద్ర R. K గార్కి , విద్యార్థి విద్యార్థునులు, అధ్యాపకులు ధన్యవాదాలు తెలియ చేసినారు.

ఆ పై ప్రభుత్వంలో ప్రధాన భాగాలు అయినటువంటి కార్యనిర్వాహణ శాఖల పై ప్రత్యక్ష అనుభవం చాలా ఉపయోగ పడినదని విద్యార్థి K .గాయత్రి I BA పొలిటికల్ సైన్స్ చెప్పారు. ఉండవల్లి గుహలు మానసిక ఉల్లాసాన్ని చారిత్రిక వైభవాన్ని తెలియజేశాయని వైష్ణవి I BA JMC తెలియచేసారు. ఉన్నత విద్య కమీషనర్ కార్యాలయం సందర్శన ద్వారా PG విద్యార్థులు ఎంతో సమాచారాన్ని తెలుసుకున్నామని ప్రసన్న కుమార్ IMA , రాజనీతి శాస్త్రం పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రాంగణాన్ని దర్శించడం ద్వారా మరియొకసారి అంబేద్కర్ కృషి సవివరంగా గుర్తుసేసుకున్నాం అని P. శ్రీనివాసు IBA సోషల్ వర్క్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా ఈ పర్యాటన అత్యంత విజ్ఞాన వినోదాల సమ్మేళనంగా సాగిందని భీమశంకర్ I BA పొలిటికల్ సైన్స్ తెలియ చేసినారు. మిగిలిన విద్యార్థులు అందరూ కూడా ఉత్సాహంగా క్షేత్ర పర్యాటనలో పాల్గొనడమే కాక సంవత్సరానికి ఒక్కసారి ఇటువంటి పర్యాటనలు ఉత్సాహాన్ని స్ఫూర్తిని నింపుతాయని సత్య సాయి, శిరీష, నిశ్చల్, నాయుడు, శ్రీ సాయి హర్షవర్ధన్ మొదలైన వారు తమ అభి ప్రాయాలను వ్యక్త పరిచారు. ఈ పర్యాటనలో పాల్గొన్న విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా క్షేత్ర పర్యాటన్ని విజయ వంతం చేశారు. ఈ క్షేత్ర పర్యాటనలో

రాజనీతి శాస్త్ర అధ్యాపకులు Dr. K. సీతామహాలక్ష్మి, శ్రీమతి Syed. ఫర్హ ఎస్రోన్ , శ్రీమతి K. P.B.L.సరోజ, A. రామకృష్ణ, సోషల్ వర్క్ అధ్యాపకులు Dr. S.రాణి, K.కుసుమ కుమారి, తత్వశాస్త్ర అధ్యాపకులు S.సూర్య నారాయణ పాల్గొన్నారు.

<table>
<tr>
<td>
.
శాసనసభ ప్రాంగణ దర్శనం</td>
<td>
సచివాలయ భవన ప్రాంగణ దర్శనం</td>
</tr>
<tr>
<td>
ఉండవల్లి గుహలు దర్శనం</td>
<td>

ఉన్నత విద్య కమీషనర్ వారి కార్యాలయం</td>
</tr>
<tr>
<td colspan="2">

“Dr. బి. ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం” దర్శనం</td>
</tr>
</table>